ప్రధాన రోడ్లపై మురుగుతో అవస్థలు


జల్‌పల్లి మజీద్ రోడ్డులో పారుతున్న మురుగు


దేవాలయ రూట్‌లో పారుతున్న మురుగునీరు

- ప్రధాన రోడ్లపై ప్రవాహిస్తున్న మురుగునీరు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారుల్లో మురుగునీరు పారుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపాలిటీకి వచ్చే ప్రధానదారిలోని మజీద్ పక్కన రోజుల తరబడిగా మురుగునీరు రోడ్డుపై పారుతుండడంతో తీవ్ర దుర్గంధంతో ప్రజలు ఇళ్లల్లో ఉండలేని పరిస్థితి నెలకొంది. ఇక ప్రభుత్వ పాఠశాల పక్క నుంచి పొంగుతున్న మురుగునీరు నూతనంగా వేసిన సీసీరోడ్డుపై పారుతోంది. మరాఠ భవన్ ఫంక్షన్ హాల్ సమీపంలో ప్రధాన రహదారికి ఇరువైపులా నెలల తరబడిగా మురుగునీరు పారుతూనే ఉంది. ఇలా ప్రధాన రహదారులపై మురుగు ప్రవాహిస్తున్నా మున్సిపాలిటీ అధికారులు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరించడం పట్ల జల్‌పల్లి గ్రామ ప్రజలు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోకుంటే మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నారు.

డబుల్ బెడ్‌రూంలు ఎందుకు ఆగాయి?

- బీఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పాలి
- బీజేవైఎం నేత రామకృష్ణారెడ్డి

బడంగ్‌పేట్: 'మల్లాపూర్‌లో డబుల్ బెడ్రూం ఇళ్లు ఎందుకు ఆగాయో..? బీఆర్ఎస్ నాయకులకు కనిపించడం లేదా? దమ్ముంటే సమాధానం చెప్పాలి' అని బీజేవైఎం కార్పొరేషన్ అధ్యక్షుడు రాళ్లగూడం రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మల్లాపూర్‌లో నిర్మిస్తున్న డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాల వద్ద శనివారం బీజేపీ, బీజేవైఎం నాయకులు మహిళలతో కలిసి మెరుపు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డబుల్ బెడ్రూం ఇళ్లు ఆగి మూడేళ్లు కావస్తున్నా మంత్రి సబితారెడ్డికి కనిపించడం లేదా..? అని ప్రశ్నించారు. బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు. కాంగ్రెస్‌లో గెలిచి అభివృద్ధి పేరుతో కారెక్కిన వారు ఏం చేశారని నిలదీశారు. సుందరీకరణ పేరుతో మీర్‌పేట్, బడంగ్‌పేట కార్పొరేషన్లలోని చెరువులు, కుంటలు బీఆర్ఎస్ నాయకులు కబ్జాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు శ్రవణ్, చిత్రం శ్రీనివాస్, శ్రీనివాస్‌నాయక్, మహేష్ ముధిరాజ్, రవికాంత్‌గౌడ్, అనిల్, కన్నారెడ్డి, జగన్, బిట్టు, లక్ష్మీనారాయణ, శ్రీకృత్‌రెడ్డి భరత్, నిషికాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మల్లాపూర్‌లో డబుల్ బెడ్రూం నిర్మాణాల వద్ద ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

క్లుప్తంగా

నేడు బడంగ్‌పేట్‌లో మంత్రి సబితారెడ్డి పర్యటన

బడంగ్‌పేట్: కార్పొరేషన్‌లో జంబో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసేందుకు ఆదివారం మంత్రి సబితారెడ్డి రానున్నారని బీఆర్ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి తెలిపారు. సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీలు, వాటర్ పైప్‌లైన్లు, బీటీ రోడ్లు వంటి సుమారు 65 అభివృద్ధి పనుల్లో మంత్రి పాల్గొంటారని పేర్కొన్నారు. డివిజన్‌లోని కార్యకర్తలు, సిబ్బంది సకాలంలో రావాలని కోరారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా ఆదివారం పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ డివిజినల్ ఇంజినీర్ కే.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ ఆలిండియా రేడియో ఫీడర్ పరిధిలోని కాలనీలలో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు, 11కేవీ హయత్ నగర్ ఫీడర్ పరిధిలోని కాలనీలలో ఉదయం 10 నుంచి 11 గంటల వరకు. 11కేవీ ఆనంద్ నగర్ ఫీడర్ పరిధిలోని కాలనీలలో మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

మీ వెంట మేమున్నాం..


నాదర్‌గుల్‌లో అందెలను పరామర్శిస్తున్న బీజేపీ నాయకులు

బడంగ్‌పేట్: బీజేపీ చేపట్టిన మంత్రి క్యాంపు కార్యాలయ ముట్టడిలో గాయపడ్డ ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు కమల నాథులు పరామర్శించారు. శనివారం ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పోలీసుల దురుసు ప్రవర్తన కారణంగానే తమ నాయకుడు గాయపడ్డాడని ఆరోపించారు. ఇలాంటి దుశ్చర్యలతో ప్రజా పోరాటాలను ఆపలేరని స్పష్టంచేశారు. అధికార పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా మీ వెంట మేముంటామని శ్రీరాములుకు తెలియజేశారు.

ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయండి


వినతిపత్రం అందజేస్తున్న సిబ్బంది

తుక్కుగూడ: మున్సిపాలిటీలో పని చేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ శనివారం సిబ్బంది మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్రామ్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. తాము గ్రామ పంచాయతీ పాలన నుంచి పని చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇచ్చే నెలసరి వేతనం సరిపోవడం లేదని వాపోయారు. ప్రభుత్వం స్పందించి తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించడంతో పాటు, వేతనాలను పెంచాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రమేష్, దేవేందర్, మహేశ్, దనవర్ష, చారి పాల్గొన్నారు.

అన్నివర్గాల అభివృద్ధికి కృషి


భూమి పూజ చేస్తున్న పాండు తదితరులు

కందుకూరు: అన్ని వర్గాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిట్టల పాండు తెలిపారు. శనివారం మండలంలోని ధన్నారంలో రూ.10 లక్షల నిధులతో ముదిరాజ్ కమ్యూనిటీ భవనం నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి సబితారెడ్డి చొరవతో ముదిరాజ్ భవనానికి నిధులు మంజూరు చేశారని తెలిపారు. మంత్రి చొరవతోనే గ్రామంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు మల్లేష్, వజ్రరమేష్, రాములు, బాల్‌రాజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మంత్రి సహకారంతోనే అభివృద్ధి

పహాడీషరీఫ్: మంత్రి సబితారెడ్డి సహకారంతో జల్‌పల్లి మున్సిపాలిటీలోని శ్రీరాంకాలనీ అన్ని విధాల అభివృద్ధికి నోచుకుంటుందని 18వ వార్డు కౌన్సిలర్ కంచె లక్ష్మీనారాయణ అన్నారు. శ్రీరాంకాలనీలోని లాస్ట్ బస్టాప్ నుంచి హిల్స్‌పైకి వేస్తున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శ్రీరాం కాలనీలో ప్రస్తుతం కొనసాగుతున్న సీసీ రోడ్ల నిర్మాణంతో కాలనీ రూపురేఖలు మారుతున్నాయన్నారు. ప్రధాన రహదారులతో పాటు అంతర్గత బస్తీల్లో కూడా రోడ్లు వేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, దామోదర్ సచిన్ సోని, రాజేష్, ఉమేష్, సంజయ్ పురి, సూర్యకాంత్ పాల్గొన్నారు.

ఓటేయడం పౌరుల బాధ్యత

- తహసీల్దార్ గోపాల్
- పలు పోలింగ్ కేంద్రాల్లో వసతుల పరిశీలన

కందుకూరు: పద్దెనిమిదేళ్లు నిండిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు విధిగా ఓటు వేయాలని తహసీల్దార్ గోపాల్ సూచించారు. మండల పరిధిలోని గూడూరు, కొత్తూర్, లేమూరు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. సెంటర్లలో వసతులు, నీటి సౌకర్యం, మరుగుదొడ్లు, విద్యుత్ తదితర అంశాలను పరిశీలించారు. అక్కడ ఉన్న సిబ్బందికి ఓటరు నమోదు, తప్పొప్పులు సరిచేయడం వంటి వాటి గురించి అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడారు. ఇంటి నంబర్, ఫొటో ప్రింట్ సరిగ్గా పడని ఓటరు వివరాలు, 85 సంవత్సరాలు పైబడిన వారి వివరాలు, ప్రముఖుల ఓటర్ల వివరాలను సరిచూసుకోవాలన్నారు. ప్రతి ఒక్క ఓటర్ కార్డు మరియు ఆధార్‌కార్డు జిరాక్స్ తీసుకుని ఫారం 8లో బీఎల్‌ఓ యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు. చనిపోయిన వ్యక్తి ఓటు తొలగించే ప్రక్రియలో తప్పనిసరిగా మరణ ధ్రువీకరణ పత్రాన్ని జత చేయాలని సూచించారు. డబుల్ ఓటర్ల విషయంలో వారి అభిప్రాయం తీసుకుని ఒక చోట తొలగించడానికి ఫారం- 7 ఉపయోగించాలని వివరించారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.


కొత్తూర్‌లో సిబ్బందికి సూచనలిస్తున్న తహసీల్దార్

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి
- మేయర్ పారిజాత
- బడంగ్‌పేట్‌లో కోటి వృక్షార్చన

బడంగ్‌పేట్: స్వాతంత్య్ర భారత వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధిలోని మర్రి లక్ష్మమ్మ వెంచర్‌లో కోటి మొక్కల వృక్షార్చన నిర్వహించారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ పారిజాత పాల్గొని మొక్కలు నాటి నీళ్లు పోశారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. కమిషనర్ సుమన్‌రావు, ఫ్లోర్ లీడర్లు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, తోట శ్రీధర్‌రెడ్డి, సూర్లగంటి అర్జున్, కార్పొరేటర్లు సుదర్శన్‌రెడ్డి, ఇంద్రసేనా, మనోహర్, బాలునాయక్, శ్రీనివాస్‌రెడ్డి, డీఈఈ జ్యోతి, ఏఈఈ వినీల్‌గౌడ్, మేనేజర్ నగేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.


బడంగ్‌పేట్: నాదర్‌గుల్‌లో మొక్కలు నాటుతున్న మేయర్ పారిజాత, కార్పొరేటర్లు

మొక్కలను సంరక్షించాలి

తుక్కుగూడ: ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్రామ్ పేర్కొన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ఇమామ్‌గూడలో స్వాతంత్య్ర వజ్రోత్సవం కార్యక్రమంలో భాగంగా కోటి వృక్షార్చన కార్యక్రమం నిర్వహించి, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పలు రకాల పండ్లు, పూవ్వులు, కొబ్బరి చెట్లను నాటామని చెప్పారు. హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పద్మ, విలాస్, తేజస్విని, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

7500 మొక్కలు నాటాం

మీర్‌పేట: స్వాతంత్య్ర రజతోత్సవాల ముగింపు సందర్భంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా శనివారం మేయర్ ఎం.దుర్గాదీప్‌లాల్ చౌహాన్, కమిషనర్ వాణి మొక్కలు నాటారు. మేయర్ మాట్లాడుతూ.. కార్పొరేషన్ పరిధిలోని మిథులానగర్‌లోని పార్కులో ఒకే రోజు 7,500 మొక్కలను నాటామని తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ అల్లూరి వాణి, ఆర్ఓ అంజన్‌రెడ్డి, ఫారెస్ట్ అధికారి సుధీర్, కార్పొరేటర్ గజ్జెల రాంచందర్, కోఆప్షన్ సభ్యులు ఎం.ఏ.రజాక్, కాలనీవాసులు పాల్గొన్నారు.

మొక్కలతోనే మానవాళి మనుగడ

పహాడీషరీఫ్: మానవాళి మనుగడకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని జల్‌పల్లి మున్సిపాలిటీ కమిషనర్ ఎస్.వసంత అన్నారు. ఒక రోజు–ఒక కోటి మొక్కల నాటడం కార్యక్రమంలో భాగంగా జల్‌పల్లి మున్సిపాలిటీలోని అర్బన్ ఫారెస్ట్ పార్కులో శనివారం కమిషనర్, వైస్ చైర్మన్ ఫర్హానా నాజ్‌తో కలిసి వృక్షార్చన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రోజురోజుకు నగరీకరణగా మారుతున్న శివారు ప్రాంతాల్లో కూడా చెట్లను తొలగించడం జరుగుతుందన్నారు. ఇలా నరక్కుంటూ పోతే మానవాళికి ప్రాణవాయువు దొరకని సమస్య తలెత్తుతుందన్నారు. కావునా, ప్రతి ఒక్కరు పిల్లల మాదిరిగా మొక్కలను ఖాళీ జాగాలలో నాటి సంరక్షించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో డీఈ వెంకన్న, ఏఈ ఆయేషా, టీపీఓ హబీబున్నీసా, హరితహారం ఇన్‌చార్జి సుధీర్, సీనియర్ నాయకులు సయ్యద్ యూసుఫ్ పటేల్, షేక్ అఫ్జల్, దస్తగిర్, యాహ్యా, హమేద్ పాల్గొన్నారు.

'క్రమబద్ధీకరణ'ను నెరవేర్చాలి


కందుకూరులో తహసీల్దార్ గోపాల్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఆశ వర్కర్లు

- ప్రభుత్వం స్పందించాలని ఆశ కార్యకర్తల అభ్యర్థన
- సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా

కందుకూరు: ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ గోపాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజు, ఆశ వర్కర్ల జిల్లా నాయకురాలు సరస్వతి మాట్లాడుతూ.. ఇరవై ఏళ్లుగా సేవలు చేస్తున్న ఆశ కార్మికులకు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని చెప్పిన కేసీఆర్ ఇప్పుడు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు జి.విజయ, జె.సంతోష, ఎన్.కలమ్మ, ఎన్.మహిమ, సరిత, శ్రీలత, బి.అపర్ణ, కలమ్మ, రేణుక పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

కందుకూరు: సంక్షేమ పథకాల అమలులో సీఎం కేసీఆర్ ప్రభుత్వం దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచిందని తిమ్మాపూర్ సర్పంచ్ గంగాపురం గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ వట్నాల ఈశ్వర్‌గౌడ్ అన్నారు. దివ్యాంగులతో కలిసి శనివారం గ్రామంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రూ.3,016 గా ఉన్న దివ్యాంగుల పెన్షన్‌ను రూ.4,016కు పెంచడంపై హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సన్నిళ్ల శ్రీరాములు, వార్డు సభ్యులు సన్నిళ్ల పవన్‌కుమార్, మంద శ్రీలతయాదగిరి, అంజయ్య, సురేష్, కిషన్, మహేష్, నరేష్, దివ్యాంగులు సీహెచ్ వెంకటేష్, మహేందర్, రాజ్‌కోటి, లక్ష్మమ్మ పాల్గొన్నారు.


సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దివ్యాంగులు, సర్పంచ్ తదితరులు

నారాయణగౌడ్ ఆశయ సాధనకు కృషి


నారాయణగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నేతలు

- మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్

తుక్కుగూడ: తుక్కుగూడ మాజీ సర్పంచ్ నారాయణగౌడ్ ఆశయ సాధనకు కృషి చేస్తామని మహేశ్వరం మాజీ ఎంపీపీ ముప్పిడి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం నారాయణగౌడ్ 26వ వర్ధంతి సందర్భంగా మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక బస్టాండ్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుదీర్ఘకాలం నారాయణగౌడ్ సర్పంచ్‌గా పనిచేసి తుక్కుగూడ అభివృద్ధిలో కీలక పాత్రను పోషించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, కౌన్సిలర్ హేమలత రాజుగౌడ్, నాయకులు నర్సింహ్మా, కృష్ణ, వెంకటస్వామి, శ్రీధర్‌గౌడ్ ,బాలరాజ్, హరినాథ్‌గౌడ్ పాల్గొన్నారు.

మీర్‌పేట్ సీఐపై బీజేపీ నేతల ఫిర్యాదు

బడంగ్‌పేట్: బీజేపీ నాయకులపై దాడి, అనుచిత వాఖ్యలు చేసిన మీర్‌పేట్ సీఐ కిరణ్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా బీజేపీ నేతలు శనివారం రాచకొండ సీపీ చౌహాన్‌కు ఫిర్యాదు చేశారు. జిల్లెలగూడలోని మంత్రి సబితారెడ్డి క్యాంప్ ఆఫీస్ ఎదుట నిరసనలో పాల్గొన్న బీజేపీ నేతలపై మీర్‌పేట్ సీఐ కిరణ్‌కుమార్ ఓవర్ యాక్షన్ చేసినట్లు సీపీ చౌహాన్‌కు ఆధారాలు చూపినట్లు బీజేపీ నేతలు పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం మంత్రి సబితారెడ్డి క్యాంప్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. సీఐ కిరణ్‌కుమార్.. మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్‌తో సహా బడంగ్‌పేట కార్పొరేషన్ పార్టీ మాజీ అధ్యక్షుడు నిమ్మల శ్రీకాంత్‌గౌడ్ పలువురు నేతలపై దాడి చేసి అనుచిత వ్యాఖ్యలు చేశాడని ఆరోపించారు. అందుకు సంబంధించిన వీడియోలు సీపీ చౌహాన్‌కు అందచేశారు. సీఐ కిరణ్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, శ్రీరాములు యాదవ్, జంగయ్యయాదవ్, మల్లేష్, శ్రీకాంత్‌గౌడ్‌లు ఉన్నారు.


సీపీ చౌహాన్‌కు ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నేతలు

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

కార్పొరేటర్ భిక్షపతి చారి


వైద్య శిబిరాన్ని ప్రారంభించిన భిక్షపతిచారి

మీర్‌పేట: ప్రస్తుత జీవనశైలి, ఆహారపు అలవాట్ల దృష్ట్యా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని మీర్‌పేట కార్పొరేషన్ 27వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి భిక్షపతిచారి సూచించారు. కామినేని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం సిర్లాహిల్స్ కమ్యూనిటీహాల్‌లో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని కార్పొరేటర్ భిక్షపతిచారి ప్రారంభించి మాట్లాడారు. పేద, మధ్య తరగతి ప్రజల కోసం కామినేని వారు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో క్యాంపు కో ఆర్డినేటర్ శ్రీధర్, వైద్యులు శ్రీనివాస్, నిఖిత, కార్పొరేటర్ భీంరాజ్, కాలనీవాసులు వెంకటేష్, రమేష్, చందు, వెంకటయ్య, రాజు, జైపాల్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ జెండా ఎగరేస్తాం


మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

కందుకూరు: మహేశ్వరం నియోజవకర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరేస్తామని ఆ పార్టీ నాయకులు స్పష్టంచేశారు. మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సామ ప్రకాశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాయిచెట్టు యాదయ్య, సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మంత్రి సబితారెడ్డిని కలిశారు. సబితారెడ్డి అత్యధిక మెజార్టీ సాధించేలా తమ వంతు కృషి చేస్తామన్నారు. మంత్రిని కలిసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు యాదయ్య, వెంకటేశ్‌గౌడ్, చోటే జానీ, లక్ష్మణాచారి, కుమ్మరి లక్ష్మయ్య, అంజాద్, బుగ్గ రాములు, గౌస్, అజ్జు, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

నీట్‌లో సీటు సాధించిన నిరుపేద

భాస్కర మెడికల్ కాలేజీలో అడ్మిషన్

ఆమనగల్లు: మండలంలోని మేడిగడ్డతండాకు చెందిన నేనావత్ ప్రవీణ్ ఎంబీబీఎస్‌లో సీటు సాధించాడు. తండాకు చెందిన పాండు నాయక్, సరోజిని బాయి దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారి కుమారుడు ఇస్లావత్ ప్రవీణ్ నీట్‌లో మంచి ర్యాంకు సాధించి ఎస్టీ రిజర్వేషన్‌లో ఎంబీబీఎస్ సీటు దక్కించుకున్నాడు. దీంతో మొయినాబాద్‌లోని భాస్కర మెడికల్ కాలేజీలో సీటు లభించింది. ప్రవీణ్‌ను తండావాసులు అభినందించారు.

బాపునగర్‌లో 'గుడ్ మార్నింగ్'

- సమస్యలు తెలుసుకున్న కార్పొరేటర్ శ్రీవాణి
- పరిష్కరించాలని అధికారులకు ఆదేశం

హుడాకాంప్లెక్స్: గుడ్ మార్నింగ్ సరూర్‌నగర్ కార్యక్రమంలో భాగంగా శనివారం చౌడీ బాపునగర్ కాలనీలోని సభ్యులతో కలిసి కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి మార్నింగ్ వాక్ చేశారు. కాలనీలోని సమస్యలను తెలుసుకుని, తక్షణమే వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కాలనీలో సమస్య తలెత్తుతోందని, కటింగ్ వ్యర్థాలను వెంటనే ఎత్తివేయాలని సూచించారు. వీధులను శుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. ఎలాంటి సమస్య అయినా తన దృష్టికి తీసుకొని వస్తే ప్రజలకు అండగా ఉంటానని, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.


బాపునగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ శ్రీవాణి

చేవెళ్లకు తరలిన హస్తం శ్రేణులు

చేవెళ్ల మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ నిర్వహించిన ప్రజాగర్జన సభకు నియోజకవర్గం నుంచి ఆ పార్టీ నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా ముందుకు సాగుతామని స్పష్టంచేశారు. అన్నివర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు.

– సాక్షి, నెట్‌వర్క్


బడంగ్‌పేట: చేవెళ్లకు తరలివెళ్తున్న మేయర్ పారిజాత, నాయకులు


బడంగ్‌పేట్: మల్లాపూర్ నుంచి చేవెళ్లకు వెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులు


మీర్‌పేట: కొత్త మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో సభకు తరలివెళ్తున్న కాంగ్రెస్ నాయకులు


కందుకూరు: జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న పీసీసీ నేత జంగారెడ్డి